'యూటర్న్' తిప్పలు

ఎటువైపు వెళ్లాలో తెలియక తికమక..
ట్రాఫిక్ మళ్లింపులు చేసిన పోలీసులు డైవర్షన్ చోట మాత్రమే ఓ ప్లెక్సీ పెట్టారు. ట్రాఫిక్ పోలీసులతో అనౌన్స్ చేశారు. కానీ కొంచెం ముందుకు వెళ్లాక ఎటువైపు వెళ్తే తమ గమ్యస్థానం వస్తుందో తెలియక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జూబ్లీహిల్స్ చుట్టూ చక్కర్లు కొట్టి ఎక్కడి నుంచి డైవర్షన్ తీసుకున్నారో మళ్ళీ అక్కడికే వచ్చి చేరినట్లు ఒకరిద్దరు వాహనదారుడు తెలిపారు. కొందరైతే ట్రాఫిక్ పోలీసులు దగ్గరికి వెళ్ళి పెన్ను పేపర్‌తో రూట్‌మ్యాప్ గీయించుకుని వెళ్లారు.

జూబ్లీహిల్స్ ప్రాంతంలో ట్రాఫిక్ పోలీసుల ట్రయల్‌రన్

ఎనిమిది ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు

ప్లెక్సీలు ఏర్పాటు చేసినా రూట్ తెలియక వాహనదారుల తికమక

నిమిషంలో పోయేదానికి 15నిమిషాలు పడుతుందని ఆవేదన

హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త: కొండనాలుకకు మందేస్తే ఉన్ననాలుక ఊడిన చందంగా మారింది హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల తీరు. జూబ్లీహిల్స్ పరిసర ప్రాంతాల్లో వాహనాల రద్దీని తగ్గించేందుకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న ట్రాఫిక్ డైవర్షన్ వల్ల రద్దీ తక్కువ కాపోగా రెట్టింపు అయ్యింది. పైగా స్టేట్‌గా వెళ్తే ఒక్క నిమిషంలో వచ్చే గమస్థానానికి ట్రాఫిక్ మళ్లింపు వల్ల చుట్టూ తిరిగి వెల్లడం వల్ల 15నుంచి 20నిమిషాలు సమయం పడుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో సరైన సమయానికి గమ్యస్తానాలకు చేరుకోలేకపోతున్నామని ముఖ్యంగా ఆఫీసులకు ఆలస్యమై ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. అయితే ఇటీవల జూబ్లీహిల్స్ చుట్టూ 8ప్రాంతాలను హెవీ ట్రాఫిక్ ఏరియాలుగా ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఈట్రాఫిక్‌ను తగ్గించేందుకు జూబ్లీహిల్స్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రయోగాత్మకంగా మళ్ళింపు కార్యక్రమం చేపట్టారు.గత శుక్రవారం నుంచి ట్రాఫిక్ దీన్ని అమలు చేస్తున్నారు. దీంతో రద్దీ సమస్య తీరడం ఏమోగానీ తమను జూబ్లీహిల్స్ చుట్టూ ప్రదక్షిణలు చేయిస్తున్నారని వాహనదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల లెక్క ప్రకారం ట్రాఫిక్ డైవర్షన్‌తో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, ఫిలింనగర్, రోడ్‌నెంబర్ 45లో రద్దీ భారీగా తగ్గిపోయి వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సాగిపోవాలి. కానీ వాస్తవంగా ఇందుకు పూర్తి విరుద్ధంగా తయారైంది. ట్రాఫిక్ మళ్ళింపులతో జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, ఫిలింనగర్, రోడ్‌నెంబర్ 45లో ట్రాఫిక్ మరింత విపరీతంగా పెరిగింది.

ఈప్రాంతాల్లోనే మళ్లింపు.. ఫిలింనగర్ జంక్షన్, జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 45 జంక్షన్లలో సిగ్నల్స్ నిలిపివేశారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి రోడ్ నెంబర్ 45కి.. ఫిలింనగర్ నుంచి బంజారాహిల్స్‌కు.. ఫిలింనగర్ నుంచి చెక్‌పోస్టుకు నేరుగా వెళ్లకుండా ఆంక్షలు విధించారు. చెక్ పోస్టునుంచి కేబుల్ బ్రిడ్జి వెళ్ళాలంటే ఫిలింనగర్ జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకోవాలి. ఫిలింనగర్ నుంచి బంజారాహిల్స్ వెళ్లేవారు జర్నలిస్టు కాలనీ దగ్గర యూటర్న్ తీసుకోవాలి. ఫిలింనగర్ నుంచి చెక్‌పోస్టుకు వచ్చేవారు కేబుల్ బ్రిడ్జిపైఓవర్ కింద యూటర్న్ తీసుకోవాలి. చెకపోస్టు నుంచి ఫిలింగనర్ వెళ్లేవారు ఫిలింనగర్ జంక్షన్ కుడివైపున వెళ్ళాలి. చెక్ పోస్టునుంచి జర్నలిస్టు కాలనీకి వెళ్లేవారు ఫిలినంగర్ జంక్షన్ వద్ద యూటర్న్ తీసుకోవాలి. బంజారాహిల్స్ నుంచి చెక్‌పోస్టు కు వచ్చే వారు ఫిలింనగర్ జంక్షన్ దగ్గర రైట్ తీసుకుని భవన్స్ దగ్గర యూటర్న్ తీసుకోవాలి. నేరుగా వెళ్లే ఒక్క నిమిషంలో చేరుకునే గమ్యస్థానాలకు యూటర్న్‌వల్ల చుట్టూ తిరిగి వెల్లడం వల్ల 15నిమిషాలు వృథా అవుతుందని వాహనదారులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అటువాహనదారుల ఇబ్బందులపై ట్రాఫిక్ పోలీసులు అధ్యయనం చేస్తున్నారు. రూట్ తెలియకే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని రెండుమూడు రోజులైతే అంతా సర్దుకుంటుందని అన్నారు.

పోలీస్ పట్ల అసభ్యకరంగా వ్యవహరించిన

ముగ్గురికి 20 రోజులు జైలు

చార్మినార్, నవంబరు 28 ప్రభాతవార్త : కేసు విషయంలో నచ్చ జెప్పటానికి ప్రయత్నించిన పోలీసుల పట్ల అసభ్యకరంగా వ్యవహరించటంతో పాటు విధులకు ఆటంకం కలిగించిన ఓ తండ్రితో పాటు ఇద్దరు కొడకులకు నాంపల్లి ఆరవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జీ లక్ష్మణ్‌రావు ఇరవై రోజుల పాటు జైలు శిక్ష విధించారని రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.రంజిత్ కుమార్‌గౌడ్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. యాకుత్‌పుర లోని ఫత్తర్‌కి కమాన్ ప్రాంతానికి చెందిన మహ్మద్ షఫీ ఉర్ రెహ్మాన్‌కు ఎదురుగా ఉన్న నసీం సుల్తాన్‌తో గొడవ జరిగింది.ఈ విషయంలో నచ్చ జెప్పటానికి వెళ్లిన రెయిన్‌బజార్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసులపై ఫత్తర్‌కి కమాన్ ప్రాంతానికి చెందిన మహ్మద్ షఫీ ఉర్ రెహ్మాన్‌తో పాటు అతని ఇద్దరు కుమారులైన మహ్మద్ సాజ్ ఉర్ రెహ్మాన్,మహ్మద్ వాజ్ ఉర్ రెహ్మాన్ కలిసి అసభ్యకరంగా వ్యవహరించటంతో విధులకు ఆటంకం కలిగించారు. నాంపల్లి ఆరవ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ జడ్జీ లక్ష్మణ్‌రావు ముగ్గురికి ఇరవై రోజుల పాటు జైలు శిక్ష విధించారు.ఈ కేసును రెయిన్‌బజార్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్రవాహనాలు చోరీ చేసిన వ్యక్తుల అరెస్టు

10 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి చందనాదీప్తి

కంటోన్మెంట్, నవంబర్ 28 ప్రభాతవార్త: నకిలీ తాళం చెవిల సహాయంతో ద్విచక్రవాహనాలను దొంగిలించిన ఇద్దరి వ్యక్తులను తుకారాంగేట్ పోలీసులు అరెస్టు చేసి వారి వద్ద నుంచి 10 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఉత్తర మండలం డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిసిపి చందనాదీప్తి తెలిపిన వివరాల ప్రకారం చింతల్‌లో నివాసం ఉంటున్న అభిమాను య్యప్రసాద్ అనే వ్యక్తి సికింద్రాబాద్ రైల్ నిలయంలో పనిచేస్తున్నాడు. ఈ నెల 10వ తేదీన తన ద్విచక్రవాహనాన్ని రైల్ నిలయంలోని పార్కింగ్‌లో ఏపి09ఎసిఎఫ్ 9151 నెంబర్ గల హోండా షైన్ బైక్‌ను పార్కింగ్ చేసి విధులకు వెళ్ళాడు. విధులు ముగించుకొని సాయంత్రం పార్కింగ్ చేసిన స్థలంలో బైక్ కనిపించలేదు. వెంటనే బాధితుడు తుకారాంగేట్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కామారెడ్డికి చెందిన షేక్ రియాజ్‌హుద్దీన్ 40 అనే వ్యక్తి దొంగిలించిన ద్విచక్రవాహనం నెంబర్ ప్లేట్ తొలగించి సంచరస్తుండగా ఈ నెల 27వ తేదీన రైల్ నిలయం సమీపంలో వాహనాలను తుకారాంగేట్ పోలీసులు తనిఖీ చేస్తుండగా నెంబర్ ప్లేట్ లేకుండా సంచరిస్తుండగా షేక్ రియాజ్‌హుద్దీన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా నకిలీ తాళం చెవిలతో 5 లక్షల విలువ చేసే 10 ద్విచక్రవాహనాలను దొంగిలించినట్లు వెల్లడైంది. దొంగిలించిన వాహనాలను కామారెడ్డికి చెందిన శ్రీనివాస్ గౌడ్(35) వృత్తిరీత్య ప్రైవేట్ డ్రైవర్ అనే వ్యక్తికి 4 వాహనాలను విక్రయించాడు. దొంగిలించిన వాహనాలను కొనుగోలు చేసిన శ్రీనివాస్ గౌడ్‌ను, షేక్ రియాజ్‌హుద్దీన్‌ను అరెస్టుచేసి సోమవారం రిమాండ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి యోగేశ్ గౌతమ్, గోపాలపురం ఏసిపి ఎన్.సుధీర్, తుకారాంగేట్ ఇన్‌స్పెక్టర్ ఆర్.ఎల్లప్ప, డిఐ అంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలను దొంగిలించిన నిందితున్ని పట్టుకోవడంలో ప్రతిభకనబర్చిన కానీస్టేబుళ్లకు డిసిపి చందనాదీప్తి క్యాష్ అవార్డు, ప్రశంపత్రాలను అందజేశారు.

హైదరాబాద్ వార్త

అంగరంగ వైభవంగా జైన దేవతల ప్రాణ ప్రతిష్ఠ

కార్వాన్ దాదావాడి జైన్ మందిర్‌లో వైభవంగా వేడుకలు

జైన దేవతలకు ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

వేలాదిగా తరలివచ్చిన జైనులు

జైన ప్రభువుల విగ్రహాల ప్రతిష్టాపన

సాంప్రదాయబద్ధంగా ఆడుతున్న జైనులు

మెహిదీపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త : కార్వాన్ దాదావాడి జైన్ మందిర్‌లో జైన దేవతల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో కొనసాగింది. నగరంలోని నలుమూల నుంచే కాకుండా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇతర రాష్ట్రాల నుంచి కూడా జైనులు పెద్ద ఎత్తున తరలి రావడంతో కార్వాన్‌లోని దాదావాడి జైన్ మందిర్ ఆనందంగా గడిపారు. నగరంలోని అన్ని జైన దేవాలయాలలో కెల్లా అత్యంత పూరాతనమైన జైన మందిరాలలో ఒకటైన కార్వాన్ దాదావాడి జైన్ మందిర్‌కు 206 సంవత్సరాల ఘనమైన చరిత్ర ఉందని జైన ప్రముఖులు తెలిపారు. సోమవారం జైన మందిర్‌లో జరిగిన ఐదు జైన ప్రభువుల ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రభు ఆదినాథ్ భగవాన్ (చరణ పాదుక), లార్డ్ నేమినాథ్ (చరణ పాదుక), దాదా కుశాల్ గురుదేవ్, భోమియా మహారాజ్ మరియు పద్మావతి మాత యొక్క విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆచార్య శ్రీ అభయ్‌సేంజ్ మారసాబ్ (సన్యాసి) పవిత్ర ఆద్వర్యంలో వేలాదిమంది భక్తుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో జరిగిన వేడుకల్లో జైనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేవాలయ సమీప ప్రాగణం నుండి ప్రతిష్టబోయే ఐదు విగ్రహాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి 72 గంటల పాటు నిరంతరాయంగా ధ్యానం శోక పఠనం చేసిన అనంతరం విగ్రహాలను ప్రతిష్టించడం జరిగిందని తెలిపారు. ప్రతిష్టా మహోత్సవంలో వేలాది మంది భక్తులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారని జైన్ రత్న సురేందర్ మల్ లూనియా తెలిపారు. ఈ కార్యక్రమంలో కుశాల్ కాంక్రియా, సుశీల్ సంచేతి, కుశాల్ కంకరియా, లలిత్ చోప్రా, మదన్‌చద్ లునావత్, మహేంద్ర గొలెచా, నిర్మల్ సిగ్వి, పవన్ పాండాన, పవన్ సురాణి, ప్రవీణ్ నహాటా, ప్రశాంత్ శ్రీశ్రీమల్, రోమిల్ గులేచా, సజ్జన్‌రాజ్ బండారి, సునీల్‌జైన్, సుశీల్ సంచేలా జైన్ భక్తులు పాల్గొన్నారు.

ధ్యాన, శోక పఠనం చేస్తున్న జైన భక్తులు

జైనులతో కిటకిటలాడింది. సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ వేడకల్లో జైనులు తమ దేవతాప్రభువులైన విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి

ఎఫ్‌టిఎల్, బఫర్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి

బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి

ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

దుండిగల్, నవంబర్ 28 ప్రభాతవార్త : అధికారుల తీరుకు నిరసిస్తూ, ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్లల చేపట్టిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బిజెపి నాయకులు సోమవారం గండిమైసమ్మ-దుండిగల్ తహసీల్, దుండిగల్ మున్సిపల్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.ఎస్.మల్లారెడ్డి మాట్లాడుతూ మల్లంపేట సర్వేనంబర్ 170లో శ్రీలక్ష్మీశ్రీనివాస్ కన్‌స్ట్రక్షన్స్ అనే రియల్ సంస్థ ఇండిపెండెంట్ ఇంటి నిర్మాణాలను చేపట్టింది. నిబంధనలకు విరుద్ధంగా పంచాయతీ అనుమతులను అడ్డుపెట్టుకొని సుమారు 200కు పైగా నిర్మాణాలు చేపట్టిన సంస్థ పక్కనే ఉన్న ఖత్వ చెరువు ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను సైతం ఆక్రమించి పదులసంఖ్యలో నిర్మాణాలను కొనసాగిస్తుందన్నారు. ఎఫ్‌టిఎల్‌లో ప్రహారీ నిర్మాణం జరుగుతున్నప్పుడే అధికారులకు ఫిర్యాదులు చేశాం. అయితే ఆయా విభాగాల అధికారులు బాధ్యాతారహితంగా వ్యవహరిస్తూ సదరు రియల్ సంస్థకు పరోక్షంగా సహకరించారని ఆరోపించారు. ఈ అక్రమ నిర్మాణాలపై పలుమార్లు ఫిర్యాదులు చేసిన అధికారులకు స్పందించకపోవడం వెనక అంతర్యమేమిటని ప్రశ్నించారు. తప్పుడు సర్వే రిపోర్టులు ఇస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. అధికారుల తీరుగా నిరసిస్తూ అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ధర్నా చేపట్టినట్లు పేర్కొన్నారు. ఇప్పటికై జిల్లా కలెక్టర్ స్పందించి లక్ష్మీశ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్లను ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అదే విధంగా బాధ్యాతారహితంగా వ్యవహరించిన అధికారులపై సైతం శాఖపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి శ్యామ్‌రావు, జిల్లా యువజన మోర్చా కార్యదర్శి అతీష్‌బాబు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగరావు, మండల ఉపాధ్యక్షులు మురళధర్‌బాబు, బిజెవైఎం మండల అధ్యక్షులు ఆకుల విజయ్‌సాయి, నాయకులు పిట్ల లక్ష్మణ్, శ్రీనివాస్‌యాదవ్, హనుమాన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డుకు కమిషనరేట్, జ్యుడిషియల్ పవర్స్ కేటాయించాలి

లేని పక్షంలో డిసెంబరు 1 నుంచి ఉద్యమం ప్రారంభం ■ సిపిఐ నేత అజీజ్‌పాషా

సమావేశంలో మాట్లాడుతున్న సయ్యద్ అజీజ్‌పాషా

సైఫాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త: 2014లో జరిగిన ఎన్నికల సందర్భంగా నాటి టిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా తక్షణమే వక్ఫ్ బోర్డుకు కమిషనరేట్‌ను జ్యుడిషియల్ పవర్స్ కేటాయించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా డిమాండ్ చేశారు. వీటిని సాధించేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఇందులో భాగంగా పలు ముస్లిం సంఘాలతో ఏర్పడిన జెఎసి ఆధ్వర్యంలో డిసెంబరు 1వ తేదీన వేలాది మంది ముస్లిం సోదరులతో ఇందిరాపార్కు వద్ద ధర్నా చేపడుతున్నామని ఆయన తెలిపారు. ఆల్ ఇండియా ముస్లిం మైనార్టి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్ష కోట్ల రూపాయలు విలువచేసే వేలాది ఎకరాల వక్ఫ్‌బోర్డు భూములను భూకబ్జా దారులు కబ్జా చేశారని కొన్ని కేసులు కోర్టులలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఏవరైన వక్ఫ్‌బోర్డు భూములను కబ్జా చేస్తే ఆరు నెలలు జైలు శిక్ష విధిస్తారని తెలిపారు. నిజాం కాలంలో హిందూ, ముస్లింల భూముల బోర్డులు కలిసి ఉండే వని, హిందూ ఎండోమెంట్ భూములను కబ్జా చేస్తే వెంటనే అరెస్టు చేస్తున్నారని, ఆదేవిధంగా వక్ఫ్ బోర్డు భూములను కబ్జా చేసినవారిని తక్షణమే అరెస్టు చేయాలని అజీజ్‌పాషా డిమాండ్ చేశారు. ఆర్గనైజేషన్ ఛైర్మన్ సయ్యద్ ముక్తార్‌హుస్సేన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మైనార్టి ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టర్ ఎం.ఎ.సిద్ధిఖి మాట్లాడుతూ వక్ఫ్ బోర్డులో సిబ్బంది సంఖ్యను పెంచాలని, ఎప్పటికప్పుడు వక్ఫ్ బోర్డు భూములను సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. వక్ఫ్ బోర్డు భూములు కబ్జా కాకుండా ఉంటే నేడు ముస్లింల పరిస్థితి చాలా బాగుండేదని, పేద ముస్లింలకు ఇళ్ళ స్థలాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లో లభించేవని, ఆర్థికంగా ఎదిగేవారిని వారు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నస్రీన్‌సుల్తానా, అజీమొద్దీన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై దాడి

29మంది అరెస్టు.. రూ.7.42లక్షలు స్వాధీనం

నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న ప్లేయింగ్ కార్డులు, బిట్ కాయిన్లు

గచ్చిబౌలి, నవంబరు 28 ప్రభాతవార్త : గోపన్‌పల్లి ఫామ్ హౌజ్‌లో పేకాట స్థావరం ఏర్పాటు చేసి పేకాట ఆడుతున్నట్లు సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు ఆకస్మిక దాడులు చేపట్టారు. ఇందులో 29 మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుంచి 7.42 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇన్స్‌పెక్టర్ గోన సురేష్ కథనం ప్రకారం.. గోపన్‌పల్లి పరిధిలోని సర్వే నెంబరు 124లో శశికిరణ్‌రెడ్డి అనే వ్యక్తికి రెండెకరాల విస్తీర్ణంలో ఫామ్ హౌజ్ ఉంది. కాగా ఈ ఫామ్ హౌజ్‌లో రాజులు గెట్ టుగెదర్ ఏర్పాటు చేసుకున్నారు. ఆదివారం రాత్రి రెండు టెంట్లు ఏర్పాటు చేసి ఒక దాంట్లో వంటలు, సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. మరో టెంట్‌లో టేబుళ్లను ఏర్పాటు చేసి పేకాట నిర్వహించారు. ఈ విషయమై సమాచారం అందుకున్న మాదాపూర్ ఎస్ఓటీ, గచ్చిబౌలి పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 29 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 7.42లక్షల రూపాయల నగదును, 29 సెల్‌ఫోన్లను, పేకాట కోసం ఉపయోగిస్తున్న 50 బిట్ కాయిన్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులంతా వరుసకు బంధువులైన రాజుల వర్గాలనికి చెందిన వారని తెలిసింది. ఈమేరకు నిందితుల మీద గేమింగ్ యాక్ట్ సెక్షన్ల కింద కేసు నమోదు చేయడంతో పాటు స్థల యజమాని మీద సైతం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

ఇంటివద్దకే పార్సెల్ సేవలు అందించేందుకు దక్షిణ మధ్యరైల్వే పోస్టల్ శాఖ మధ్య విస్తృత చర్చలు

మెట్టుగూడ, నవంబర్ 28 ప్రభాతవార్త: పోస్టల్ సర్వీస్‌లు పికప్ మరియు డెలివరీతో రైల్వే రవాణాను అనుసంధానం చేయడం ద్వార వినియోగదారుల కు పూర్తి స్థాయిలో పార్శిల్ సర్వీస్‌ను అందించేందుకు దక్షిణ మధ్య రైల్వే సోమవారం సికింద్రాబాద్ రైల్ నిలయంలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమావేశంలో నిర్వహించింది. ఈ సమావేశంలో జీఎం అరుణ్‌కుమార్ జైన్, ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ జి.జాన్ ప్రసాద్,డిఆర్ఎం అభయ్ కుమార్ గుప్త, డిఆర్ఎం కె. ప్రకాష్, చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్,జిల్లా రీజియన్ డైరెక్టర్ డా.పీవీఎస్ రెడ్డి,సీనియర్ అధికారులు, పోస్టల్ అధికారులు పాల్గొన్నారు. రైల్వే మరియు పోస్టల్ డిపార్ట్‌మెంట్‌లు సంయుక్తగా రవాణా వనరులను ఉపయోగించుకొని పార్సెల్ రవాణా చేసే వినియోగదారులకు సంపూర్ణ సేవలను అందించడమే ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం అని అధికారులు పేర్కొన్నారు. రైల్వేలు, పోస్టల్ సేవలు రెండింటిని ఏకీకృతం చేయడం వల్ల ప్రజలు తమ గమ్యస్థానాలకు రవాణా చేయాలనుకుంటున్న పార్శిల్ వస్తువులను డోర్ స్టెప్ పికప్, డెలివరీని సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడుతుంది. దేశంలోని ప్రతి మూలకు సామాన్య ప్రజలకు తమ ఇంటి వద్ద కూర్చొని సౌకర్యవంతంగా సరుకులను బుక్ చేసుకోవడానికి ఇది ఉపయుక్తంగా ఉంటుదని అధికారులు పేర్కొన్నారు.

బాక్సింగ్ చాంపియన్‌లో గోల్డ్‌మెడల్

రాష్ట్ర బాక్సింగ్ చాంపియన్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన బండారి తన్మయి యాదవ్

యూసుఫ్‌గూడ, నవంబర్ 28, ప్రభాతవార్త : రాష్ట్ర బాక్సింగ్ చాంపియన్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి నేషనల్ పోటీలకు సెలక్ట్ అయిన బండారి తన్మయి యాదవ్ సిక్స్త్ ఎలైట్ ఉమెన్‌రాష్ట్ర బాక్సింగ్ చాంపియన్ పోటీలు 2022 షేక్పేట్ బాక్సింగ్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మోతీనగర్‌కు చెందిన బండారి తన్మయి యాదవ్ ఈ పోటీలో గోల్డ్ మెడల్ సాధించారు. హైదరాబాద్ జిల్లా అఖిల భారత యాదవ మహా సభ యూత్ ప్రధాన కార్యదర్శిగా తన్మయి యాదవ్ చదువుతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభను కనబరుస్తూ వస్తుంది. మొదటి నుండి బాక్సింగ్‌లో ఎంతో ప్రతిభ కనబరుస్తూ ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటున్నారు. రాబోయే రోజుల్లో కూడా మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ మేరకు తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ సెక్రటరీ రవిందర్ అధ్యక్షులు బిడి మన్మోహన్ , టోర్నమెంటు కమిటి ఆర్గనైజింగ్ సెక్రటరీ పి వినీస్ బాబు, జాయింట్ సెక్రటరీ బి ఎల్లయ్యలు తన్మయ్ యాదవ్‌కు ప్రశంస పత్రంతో పాటు గోల్డ్ మెడల్‌ను అందజేశారు.

ఉస్మానియా యూనివర్సిటీ యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ ప్రతినిధులతో పరస్పర ఒప్పందం

ఒప్పంద పత్రాలను తీసుకుంటున్న విసి ప్రొ.రవీందర్

తార్నాక, నవంబర్ 28 ప్రభాతవార్త: ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ ఈస్ట్ లండన్ ప్రతినిధులతో పరస్పర ప్పందం కుదుర్చుకున్నారు. ఈస్ట్ లండన్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు ప్రొఫెసర్ డేవీస్ టాన్, స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ కంప్యూటింగ్ అండ్ ఇంజనీరింగ్ డీన్, ప్రతిక్ గుప్తా, మౌలికా ఆర్య విద్యార్థి నియామక సలహాదారులు ఓయూను సందర్శించిన ఓ.యూకు సాధ్యమైన సహకారంపై చర్చించారు. పరిశోధనా ప్రాజెక్టులు సంయుక్తంగా చేపట్టడంతో పాటు ఉమ్మడిగా పరిశోధనా ప్రతాలను ప్రచురించటం, విజ్ఞానం, విద్యార్థులు, అధ్యాపకుల పరస్పర మార్పిడిపై రెండు విశ్వవిద్యాలయాల ప్రతినిధులు చర్చించారు. యూనివర్సిటీ ఆఫ్ఈస్ట్ లండన్‌తో నయా సంబంధిత విభాగాలతో పాటు విద్యాపరమైన సహకారాన్ని ప్రారంబించి, సులభతరం చేస్తామని ఓ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొ.పి.లక్ష్మినారాయణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ.శ్రీరాం వెంకటేష్, ప్రొ. వి.అప్పారావు, పొ.పి.వి. సుధ,ప్రొ.కె.శ్యామల, శ్రీనివాస్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో బిజెపి పాలన

బిజెపి ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్

పూలేకు నివాళ్లు అర్పిస్తున్న లక్ష్మణ్, కార్పొరేటర్ రచనశ్రీ

ధర్నాచౌక్, నవంబర్ 28, ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిబాపూలే స్ఫూర్తితో కేంద్రంలో బీజేపీ పాలన కొనసాగుతోందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే.లక్ష్మణ్ స్పష్టం చేశారు. సోమవారం పూలే 132వ వర్ధంతి సందర్భంగా కవాడిగూడ డివిజన్‌లోని ఇందిరాపార్కు చౌరస్తాలో భారతీయ జనతాపార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ పూలే కన్న కలలను, ఆశయాలను ప్రధాని సాకార

హమాలీబస్తీలో త్వరలోనే డబుల్ బెడ్‌రూమ్‌ఇండ్లు: మంత్రి తలసాని

సమావేశంలో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

సికింద్రాబాద్, నవంబర్ 28 ప్రభాతవార్త : సరైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్న బస్తీలలోని పేద ప్రజలకు అన్ని వసతులతో కూడిన విశాలమైన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. సోమవారం సనత్‌నగర్ నియోజకవర్గం పరిధిలోని పద్మారావునగర్‌లో పుల అభివృద్ధి పనునుల ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీబస్తీలో త్వరలో చేపట్టనున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల అర్హులైన లబ్దిదారుల జాబితాను ఈనెల 30న బస్తీలో అధికారులు ప్రదర్శిస్తారని తెలిపారు. ఈ జాబితాలో పేరు చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామి ఇచ్చారు. ఇరుకైన ఇండ్లలో రోడ్డు, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలు సక్రమంగా లేకపోవడంతో పడుతున్న అవస్థలను ప్రత్యక్షంగా చూసిన ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఇక్కడే ఉంటున్న వారిలో అంతా పేదలేనని పేర్కొన్నారు. మీకు ఒక్క పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వమే ఇండ్లను నిర్మించి ఇస్తుందని అన్నారు. ఇప్పటికే బన్సీలాల్‌పేట్‌లోని పలు ప్రాంతాలలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను నిర్మించి ఇవ్వడం జరిగిందని, లబ్దిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారని వివరించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ హేమలత, పద్మారావునగర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, ఆర్‌డీఓ వసంత, హౌసింగ్ ఈఈ వెంకటదాసు రెడ్డి, జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ అయ్యప్ప, బస్తీ అధ్యక్షుడు సుభాష్ పాల్గొన్నారు.

టిడిపి ప్రభుత్వంలోనే అభివృద్ధి: ముప్పిడిగోపాల్

బాలంరాయి చౌరస్తాలో టిడిపి జెండాను ఎగరవేసిన ముప్పిడిగోపాల్ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 28 ప్రభాతవార్త: తెలుగుదేశం ప్రభుత్వంలోనే తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందడంతో పాటు గ్రేటర్ హైదరాబాద్‌లో గాంధీ ఆసుపత్రి, హైటెక్ సిటీ,ఫ్లైఓవర్ బ్రిడ్జీలు నిర్మించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కిందని టిడిపి నేత ముప్పిడిగోపాల్ తెలిపారు. జెండా పండగ కార్యక్రమంలో సోమవారం కంటోన్మెంట్ 3వ వార్డు బాలంరాయి చౌరస్తాలో ఏర్పాటు చేసిన టిడిపి జెండాను ముప్పిడి ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ స్థాపించిన టిడిపి ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు జరిగాయన్నారు. తెలంగాణలో బిసీ వర్గానికి చెందిన టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సిఎంగా చూడాలని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బి.గౌరి శంకర్, షేక్ బాబు, టీ.ఎన్.నరహరి, అశోక్ యాదవ్, దళితరత్న రవి, పరమేశ్, వేణుగోపాల్, చిన్నా పాల్గొన్నారు.

ప్రవేట్ బస్సు ఢీకొని కంపెనీ మేనేజర్ మృతి

కుత్బుల్లాపూర్, నవంబరు 28 ప్రభాతవార్త : వేగంతో వెలుతున్న ఓప్రైవేట్‌బస్సు ఆదేదారితో వెలుతున్న ఓ ద్విచక్రవాహనదారున్ని ఢీకొనటంతో ద్విచక్రవాహనదారుడు అక్కడికక్కడే మృతిచెందిన సరఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని గాజులరామారంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గాజులరామారం బాలాజీ లేఅవుట్‌లో నివాసముంటున్న సాద్నాల జగదీశ్(42) మెదక్‌జిల్లా షాబాద్‌పల్లిలో గల అల్‌మెలో ఫార్మాకంపెనీలో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం ఇంటినుండి ఉద్యోగానికి తన ద్విచక్రవాహనంపై గాజులరామారం చౌరస్తా నుండి షాపూర్‌నగర్ వైపు వెలుతున్నాడు. ఆదే సమయంలో వెనకనుండి అతివేగంగా వచ్చిన ఓ ప్రైవేట్‌బస్సు జగదీష్‌ను అతిసమీపంలోనుండి ఢీకొట్టడంతో బైక్ అదుపుతప్పి బస్సు ముందుటైర్‌క్రింద పడటంతో జగదీప్ అక్కడికి అక్కడేమృతిచెందాడు. మృతుడి సెల్‌ఫోన్‌లో గల నెంబర్లద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా బార్య నాగలక్ష్మి, ఆమెతమ్ముడు భార్గవకృష్ణతో కలిసి వెళ్లారు. తనభర్త చావుకు కారణమైన ప్రైవేట్‌బస్సు డ్రైవర్‌ను అరెస్టుచేయటంతో పాటు తనకు తగిన న్యాయంచేయాలని ఆమె పోలీసులకు మొరపెట్టుకున్నారు.

ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే

చిక్కడపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని బేగంపేట ట్రాఫిక్ ఇనిస్టిట్యూట్ ఏసీపీ జి.శంకర్‌రాజు అన్నారు. ప్రమాదాలను నిరోధించడంలో యువత ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన సూచించారు. సోమవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో అరోరా డిగ్రీ, పీజీ కళాశాలలో సోమవారం విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించే కార్యక్రమం జరిగింది.

కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి కృషి

7వ వార్డు ఎస్‌బిహెచ్ కాలనీలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రామక్రిష్ణ తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని బోర్డు సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. సోమవారం 7వ వార్డులోని ఎస్‌బి హెచ్,ఐవిఓబి కాలనీల్లో ఏర్పాటు చేయనున్న సీసీ,బిటీ రోడ్ల నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కె.బి.శంకర్, ప్రశాంత్,ప్రభు, మంజూల తదితరులు పాల్గొన్నారు.

మాదిగల ఆకాంక్ష నెరవేరకపోతే బిజెపికి పతనం తప్పదు : ఎంఆర్‌పిఎస్

సికింద్రాబాద్, నవంబర్ 28 ప్రభాతవార్త : రాజ్యాం గ ఫలాలు మాదిగ, ఉపకులాలకు దక్కాలంటే ఎస్సీ రిజర్వేషన్‌లను వర్గీకరించి అమలు చేయాలని, తద్వారానే మాదిగ, ఉపకులాల బతుకుల్లో వెలుగులు నిండుతాయని ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ అన్నారు. ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ బుషిపాక గణేష్ మాదిగ అధ్యక్షతన పార్సిగుట్ట కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 28 ఏండ్లుగా రిజర్వేషన్‌ల కోసం రాజీ లేని పోరాటం చేస్తున్న ఏకైక కులం మాదిగలు మాత్రమే, కాని దేశాన్ని పాలిస్తున్న బీజేపీకి మాదిగ ఆకాంక్షను నెరవేర్చకుండా నమ్మించి మోసం చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను మోసం చేసి బీజేపీ ఎలా అధికారంలోకి వస్తుందో చూస్తామని హెచ్చరించారు. ఈ సామావేశంలో ఎంఆర్‌ఎస్‌ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామారావు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్‌ఎఫ్ నాయకులు కొమ్ము శేఖర్ మాదిగ, కమలాకర్ మాదిగ, పరిగి కృష్ణ మాదిగ, కాల్వ హర్షవర్ధన్, ప్రభాస్‌మాదిగ, మహాజన సోషలిస్టు పార్టీ సీనియర్ నాయకులు కుమ్మరి సత్యనారాయణ మాదిగ, విఎస్ రాజు మాదిగ, దప్పు మల్లికార్జున్ మాదిగ, జగాల రాజశేఖర్ మాదిగ, మిర్యాల నవీన్ మాదిగ, బేకి సత్యనారాయణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

మానసిక సమస్యల నివారణలో కౌన్సెలింగ్ పాత్ర ఎంతో ముఖ్యం

డాక్టర్‌ను సత్కరిస్తున్న రాంచందర్

సైఫాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త: మానసిక సమస్యల నివారణలో కౌన్సిలింగ్ పాత్ర ఎంతో కీలకమని ఇది ఒక ఆయుధంగా పనిచేస్తుందని మానసిక ఆరోగ్యం పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మోతుకూరి రాంచందర్ చెప్పారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నాడిక్కడ నిర్వహించిన రెండురోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. మానసిక ఆందోళనలతో వత్తిడికి గురవుతున్న వారు డిప్రెషన్‌కు గురవుతున్నవారు ఎంతో మందికి కౌన్సిలింగ్ అందించడానికి నేడు సైకాలజిస్ట్‌లు అవసరమని చెప్పారు. మానసిక వైకల్యం, మానసిక ఆలోచన వైకల్యం కలవారిని భావి భారతపౌరులుగా తీర్చి దిద్దాల్సిన గురుతర బాధ్యత సైకాలజిస్ట్‌లపైన ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ 'ఇంటర్వెన్షన్ స్ట్రాటజీస్ ఇన్ కౌన్సిలింగ్' శిక్షణ ద్వారా కౌన్సిలింగ్‌లోని మెళకువలు నేర్చుకుని నిష్ణాతులను చేయడమే ధ్యేయమన్నారు. కౌన్సిలింగ్ ప్రక్రియలో ఏలాంటి జోక్యాన్ని చొప్పించవచ్చునో ఆయన వివరించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ శిక్షకులు డాక్టర్ రమ, మాజీ ప్రొఫెసర్ డాక్టర్ శిల్ప, అర్చన, అసోసియేషన్ ప్రతినిధులు కృష్ణ, ఎస్.అనిత, జి.సుచరిత, జి.బాలసుబ్రహ్మణ్యం, పవిత్ర, ధర్మరాజు, సైరా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షకులు రమను ఘనంగా సత్కరించారు.

జిల్లా కలెక్టర్‌కు ఆత్మీయ రత్నాలు పుస్తకం అందజేత

తార్నాక, నవంబర్ 28 ప్రభాతవార్త: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ డా. లక్కరాజు నిర్మల రచించిన ఆత్మీయ రత్నాలు పుస్తకాన్ని సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్, హైదరాబాద్ ఇంచార్జి కలెక్టర్ అమయ్‌కుమార్‌ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుస్తకాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజానికి ఎంతో ఉపయోగపడే ఈ పుస్తకం కలెక్టర్‌కు మొట్టమొదటి ప్రతిని ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందన్నారు.

ఆహార పదార్థాలల్లో కల్తీ జరుగకుండా నిరంతరం తనిఖీలు

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

హోటల్లో తినుబండారాలను తనిఖీ చేస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి

తార్నాక, నవంబర్ 28 ప్రభాతవార్త: ఆహార పదార్థాలల్లో కల్తీ జరుగకుండా నిరంతరం తనిఖీలు చేపడుతామని నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి పేర్కొన్నారు. టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతె శోభన్ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ ఆన్ వీల్ మొబైల్ వ్యాన్ అధికారులతో కలిసి తార్నాక డివిన్‌లోని ఆయా హోటల్స్‌లో విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె హోటల్ యజమానులు, సిబ్బందితో మాట్లాడి కిచన్లలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఆరోగ్యకరమైన పదార్థాలను వినియోగదారులకు అందించాలని తెలిపారు. కల్తీ లేని ఆహార పదార్థాలను మాత్రమే సప్లయ్ చేయాలని డిప్యూటీ మేయర్ ఆదేశించారు. సేఫ్టీ అధికారులు చిత్త శుద్ధితో పనిచేసి ప్రజలకు కల్తీలేని ఆహారం అందించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓ జంగి రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'డిసేబుల్డ్ అవేర్‌నెస్ వాక్' పోస్టర్ ఆవిష్కరణ

చిక్కడపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త: వికలాంగుల హక్కుల వేదిక ఆధ్వర్యంలో 'డిసేబుల్డ్ అవేర్‌నెస్ వాక్' కార్యక్రమాన్ని పదవ సారి డిసెంబరు 3న నిర్వహించబోతున్నట్లు వేదిక అధినేత కొల్లి నాగేశ్వరరావు వివరించారు. సోమవారం వేదిక ఆధ్వర్యంలో 'డిసేబుల్డ్ అవేర్‌నెస్ వాక్' కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం వేదిక ప్రతినిధులు శివరాత్రి రాజయ్య, సైదులు, శ్రీనివాస్‌లతో కలిసి నిర్వహించారు. జరిగింది. ఈ సందర్భంగా కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ 3న ఉదయం 8 గంటలకు నెక్లెస్‌రోడ్ ఇందిరాగాంధీ విగ్రహం నుంచి పీపుల్స్‌ప్లాజా వరకు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా వికలాంగులచేత రాష్ట్రంలో 10వసారి 'అవగాహన నడక' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు వివరించారు. అన్ని రంగాలలో వేగంగా దూసుకుపోతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం వికలాంగులకు చేరువ చేయడానికి ఈ వేదిక కృషి చేస్తోందని, వికలాంగులు వేసే కొన్ని అడుగులు రాబోయే తరాల వారి అభివృద్ధికి నాంది పడనుందని, యావత్తు సమాజంమనస్సుతో చదివేందుకు ఈ కార్యక్రమంలో కలిసి రావాలని పిలుపు నిచ్చారు. వికలాంగును ప్రతి ఒక్కరు అండగా నిలవాలని, సమాజంలో వారిని చిన్నచూపు చూడకుండా అందరితో సమానంగా హక్కులు సాధించుకునేందుకు కృషి చేయాలన్నారు.

కాలనీల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి: ఎమ్మెల్యే మాగంటి

వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న శాసన సభ్యులు మాగంటిగోపినాథ్

యూసుఫ్‌గూడ, నవంబర్ 28, ప్రభాతవార్త : నియోజకవర్గం పరిధిలోని బస్తీల కాలనీల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషిచేయడం జరుగుతుందని హైదరాబాద్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు జూబ్లిహిల్స్ శాసన సభ్యులు మాగంటిగోపినాథ్ అన్నారు. సోమవారం వెస్ట్ శ్రీనివాస్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు ముఖద్వారాలను స్థానిక కార్పోరేటర్ సంగీత్ యాదవ్‌తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం రాష్ట్రంలో అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. అందులో 24గంటల కరెంటు, మంచినీటి సరఫరాతో పాటు పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. ప్రజలంతా ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలు ఎప్పటికపుడు పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తు ఉన్నామన్నారు. ప్రతి కాలనీలో కూడా వెస్ట్ శ్రీనివాస్ కాలనీని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అనంతరం మూడు ముఖద్వారాల వద్ద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదానకార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వెస్ట్ శ్రీనివాస్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రామ్‌పార్టీ వెంకటేశ్వరరావు, కార్యదర్శి కావూరి రవిందర్, ఉపాధ్యక్షులు ఎస్ రవింద్రనాథ్, కోశాదికారి అను, సభ్యులు డాక్టర్ కెవి రమణరావు, అప్పుఖాన్, తనుఖాన్, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ భవనం నిర్మించాలి

ఇండియా ప్రజా బంధు పార్టీ

ధర్నాలో పాల్గొన్న ఇండియా ప్రజా బందు పార్టీ నేతలు

ధర్నాచౌక్, నవంబర్ 28, ప్రభాతవార్త: అన్ని కులాలకు, వర్గాలకు భవనాలు నిర్మిస్తున్న ప్రభుత్వం క్రైస్తవులకు కూడా ప్రత్యేక క్రైస్తవ భవనాన్ని నిర్మించాలని ఇండియా ప్రజా బందు పార్టీ వ్యస్థాపక జాతీయ అధ్యక్షులు అద్దంకి రంజిత్, నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ అధ్యక్షులు మస్కు జాన్ డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో ఆ పార్టీ ఆధ్వర్యంలో క్రైస్తవుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ క్రైస్తవ సమాజం పూర్తిగా అభద్రతా భావంతో బతుకుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రైస్తవులకు రక్షణ కల్పించేందుకు అట్రాసిటీ చట్టం అమలుచేయాలని కోరారు. క్రైస్తవులకు కూడా క్రైస్తవ బందు వర్తింపచేయాలని, క్రైస్తవులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి డాక్టర్ అరుణ్ కుమార్, సాల్‌మన్, టి.నర్సింలు, మధు, అబ్బులు, హాజీ, వెంకటేష్, రాజు, ప్రసన్న, సునిల్ పాల్గొన్నారు.

పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

సైఫాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త: బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావుపూలే చేసిన సేవలు మరువలేనివని లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు కొనియాడారు. పూలేను అదర్శంగా తీసుకుని నేటి రాజకీయ నాయకులు పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయాలని కోరారు. సోమవారం పార్టీ కార్యాలయంలో జరిగిన పూలే 132వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు, తొలుత పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగులకు విద్యనందాలనే లక్ష్యంతో పూలే, సావిత్రి బాయిపూలే చేసి కృషి వేలకట్టలేనిదని చెప్పారు. బడుగుల హృదయాలలో ఎప్పటికి వారు నిలిచిపోతారని చెప్పారు. బిసిలంతా ఐక్యంగా ఉండి రాజ్యాధికారం సాదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, రఘు, నందకుమార్, స్వాతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి

పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న మురళీకృష్ణ

హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త: మహాత్మాజ్యోతిరావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమం సోమవారం అంబర్‌పేటలోని ఆలీకేఫ్ చౌరస్తాలో బిసి జాగృతి ఆధ్వర్యంలో ఆయన విగ్రహం వద్ద ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు కె.మురళీకృష్ణ ప్రతినిధులు ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, వారి విద్యాభివృద్ధి కోసం ఎంతో కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని, ఆయన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు లింగంగౌడ్, ఉపాధ్యక్షుడు అచ్చిని రమేష్, ప్రధాన కార్యదర్శి కత్తులు సుదర్శనరావు, సురేందర్, కె.నరేందర్, ఇ.ఎస్.ధనుంజయ, వేణుగోపాలాచారి, నర్సింగ్‌రావు, లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపడం కోసం ఎనలేని కృషి చేసిన జ్యోతిరావుపూలే

పూలే చిత్ర పటం వద్ద నివాళులు అర్పిస్తున్న నెమలి ఆనంద్

బేగంపేట నవంబరు 28, ప్రభాతవార్త : సమాజంలో అంటరాని తనాన్ని రూపు మాపడం కోసం ఎనలేని కృషి చేసిన మహాను భావుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని బిజెపి నాయకులు నెమలి ఆనంద్ అన్నారు. జ్యోతీరావు పూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద ఆనంద్ నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల విద్యకోసం,పేద,అణగారిన వర్గాల వారి హక్కులు,వారి సాధికారిత కోసం ఆయన చేసిన ఈ సందర్భంగా కొనియాడారు.

బిజెపి మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్ గుప్తాకు అభినందల వెల్లువ

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 28, ప్రభాతవార్త : భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన ఉప్పల చంద్రశేఖర్‌గుప్తకు అభిమానుల నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభల అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ సోమవారం చంద్రశేఖర్ గుప్తను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పుల్లగ్యగుప్త, రవీందర్‌గుప్తలు పాల్గొన్నారు.

మాధవపెద్ది సురేశ్‌కు ఘంటసాల పురస్కారం

చిక్కడపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త: అభినందన, త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో గంధర్వ గాయకులు పద్మశ్రీ ఘంటసాల శతజయంతి ఉత్సవాల సందర్భంగా ప్రముఖ సంగీత దర్శకులు మాధవపెద్ది సురేశ్‌కు 'అభినందన ఘంటసాల పురస్కారం' ప్రదానోత్సవ కార్యక్రమం సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం హాజరై మాధవపెద్ది సురేశ్‌కు పురస్కారాన్ని అందించి గౌరవించారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల కుమార్తె శ్యామల, త్యాగరాయ గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి ఇ.భవానీ, కార్యవర్గసభ్యులు జె.ఇందిర, డి.లలిత, సూర్యకుమారి, విశాలక్ష్మి, కె.రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిశుకుకు జన్మనిచ్చే తల్లి కనిపించే దైవం : మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, నవంబర్ 28,ప్రభాతవార్త: బ్రహ్మమనకు కనిపించని దైవం అయితే ..శిశువుకు జన్మనిచ్చే తల్లి మనకు కనిపించే దైవం అని వైద్యఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు.ఈమేరకు హైటెక్స్‌లో నిర్వహించిన కడల్స్ మిసెస్ 2022 మామ్ గ్రాండ్ ఫినాలే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా విజేతగా నిలిచిన శైలజా సందీప్‌కు అవార్డును అందజేశారు. అనంతరం హరీష్‌రావు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు మాతృత్వంలో ఉన్న సవాళ్లు, ఆనందాల గురించి తెలుసుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని కల్పించారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసావాలు పెంచే లక్ష్యంతో కృషి చేస్తున్నామని అవగాహన పెంచడం, సిసెక్షన్ల వల్ల కలిగే నష్టాలను వివరించడం ఇలా అనేక విధాలుగా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో వ్యవస్థాపకులు సంగీత, ఉపేంద్ర ప్రతాప్‌సింగ్, కాసుభాను, డాక్టర్ విజయలక్ష్మీ గూడపాటి, శారదాణి, వివేక్ ఖన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ఆర్ట్ ఎక్స్పోటికా ప్రదర్శన

హైదరాబాద్, నవంబర్ 28,ప్రభాతవార్త: విద్యార్థులు తమ నైపుణ్యాలు,ప్రతిభనను ప్రదర్శించడానికి ఒక అద్భుతమైన వేదికగా దొరికింది. వినాశకరమైన ఒక అంటువ్యాధి తర్వాత విజయం సాధించిన ప్రపంచంపై మంచి సందేశాన్ని ఇచ్చే విధంగా అంబిటస్ స్కూల్ విద్యార్థులు తమ ఆర్ట్‌మెంటర్ల చేత రూపొందించిన ఆర్ట్ ఎక్స్పోటికా అనే కళాత్మకమైన ప్రదర్శనలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. ఈమేరకు సోమవారం అంబిటస్ వరల్డ్ స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా అత్యాధునిక క్రికెట్‌గ్రౌండ్, ఇండోర్ బ్యాడ్మింటన్ కోర్టు, స్క్వాష్‌కోర్ట్, కిడ్స్ ప్లే ఏరియా ఆలా సరికొత్త సదుపాయాలతో కూడి స్పోర్ట్స్ అకాడమీ ప్రారంభించారు. దీనికి బిసిసిఐ మాజీ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఛాముండేశ్వర్‌నాథ్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులో వివిధ రకాల ప్రదర్శనలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్యూచరిస్టిక్ ఎడ్యుఇనిషియేటవ్ చైర్మన్ బి.శ్రీనయ్య, ఎఫ్ఈఐ వైస్ చైర్మన్ టి.పాండురంగాచారి, ఎఫ్ఈఐ వ్యవస్థాపకులు నరేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

గొప్పసంఘ సంస్కర్త పూలే

మహాత్మాజ్యోతిరావు పూలే చిత్రపటానికి పూల మాలవేస్తున్న జైభీమ్ ప్రతినిధులు సుమన్‌కుమార్

అప్జల్‌గంజ్, నవంబర్ 28 ప్రభాతవార్త: అంటరాని తనాన్ని ఎండగట్టిన గొప్పసంఘ సంస్కర్త, సమసమాజ స్థాపనలో భావితరాలకు స్ఫూర్తిదాత మహాత్మాజ్యోతిరావుపూలే అని జైభీమ్ ప్రధాన కార్యదర్శిఆర్.సుమన్‌కుమార్ అన్నారు.సోమవారం 132 వర్ధంతిన్ని పురస్కరించుకుని మహాత్మాజ్యోతిరావుపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు ఆర్పించారు.ఈకార్యక్రమంలో హనుమంత్,కొండయ్య,శ్రీనివాస్,కృష్ణ పాల్గొన

ధనియాల గుట్ట స్మశాన వాటికను అందుబాటులోకి తెస్తా: ఎమ్మెల్యే మాధవరం

ధనియాల గుట్ట శ్మశాన వాటికలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట నవంబరు 28, ప్రభాతవార్త : బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ సమీపంలోని ధనియాల గుట్ట శ్మశాన వాటిక పనులను వీలైనంత త్వరలో పూర్తి చేసి త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే మాధవరం అధికారులతో కలిసి బేగంపేట ధనియాలగుట్ట శ్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశాన వాటిక పనులు ప్రారంభించే సమయంలో అనేక అడ్డంకులు వచ్చాయని, సంకల్పబలంతో వాటన్నింటినీ ఎదుర్కొని పనులను 80శాతం పూర్తి చేసామన్నారు. త్వరలోనే మిగిలిన వాటన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తామని మాధవరం కృష్ణారావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ కమీషనర్ ముకుందరెడ్డి, కార్పోరేటర్ మహేశ్వరి, కూకట్‌పల్లి నియోజకవర్గం బేగంపేట డివిజన్ టీఆర్ఎస్ అధ్యక్షులు పొన్న బోయిన సురేష్‌యాదవ్, మాజీ అధ్యక్షులు తాళ్ల రాజయ్య, ప్రధాన కార్యదర్శి (అల్లంతోటబావి) నరేష్, యూత్ నాయకులు కెంబా సారమ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సుబ్రమణ్య స్వామి దేవాలయం కార్యాలయం మినీ ఫంక్షన్ హాల్ ప్రారంభం

ఆలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్

అడ్డగుట్ట, నవంబర్ 28 ప్రభాతవార్త: కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించిన జిప్లెస్-1 మినీ ఫంక్షన్ హాల్‌ను మంగళవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్నల చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్ తెలిపారు. ఈ వేడుకలకు రాష్ట్ర మంత్రులు ఇంద్రకరన్ రెడ్డి, మల్లారెడ్డి, ఎంపీ రేవంత్ రెడ్డి, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపికలు పాల్గొనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాజేశ్వర శర్మ, అభివృద్ధి కమిటీ ప్రతినిధులు నాగేందర్ యాదవ్, నర్సింహ్మ, పద్మజాలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న శ్రీ సుబ్రమణ్య షష్టిమహోత్సవాలు.. మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయంలో షష్టి త్రిరాత్రోత్సవేడుకలు సోమవారం ప్రారంభమైయ్యాయి. ఉదయం కావడి ఉత్సవం, అభిషేకం, అంకురార్పణ, మూల మంత్ర జపం పూజలు జరిగాయి. అదే విధంగా మంగళవారం చందనపుష్పలంకరణ, ఽస్వామి వారి కల్యాణం, అన్నదానం, ఈ నెల 30న కళ్యాణ మూర్తుల రథోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, జి.సుధాకర్‌లు తెలిపారు.

సామాజిక అసమానతలు తొలగించిన మహనీయుడు పూలే

మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

పూలేకు నివాళులర్పిస్తున్న టిఆర్ఎస్ నేతలు మర్రి రాజశేఖర్ రెడ్డి, జక్కుల మహేశ్వర్ రెడ్డి తదితరులు

కంటోన్మెంట్, నవంబర్ 28 ప్రభాతవార్త: సామాజిక అసమానతలు తొలగించిన మహనీయుడు మహాత్మజ్యోతిరావ్ పూలే అని మల్కాజిగిరి పార్లమెంట్ టిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. పూలే వర్ధంతిని పురస్కరిం చుకొని సోమవారం కంటోన్మెంట్ బోయిన్‌పల్లి సొజన్య కాలనీలోని టిఆర్ఎస్ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలకు మర్రి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, టిఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ యాదవ్, కిషన్, సురేశ్, ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి : జంపనప్రతాప్

బడుగు బలహీనవర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన జ్యోతిరావ్‌పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో యువత నడవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్, బిసీ చైతన్య వేధిక జాతీయ అధ్యక్షుడు యనమల శ్రీనివాస్ రావ్ తెలిపారు. పూలే వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం 1వ వార్డు బాపూజీ నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కవిత, ముత్యాలు, రామచారి, పిట్లరాజు ముదిరాజ్, ఓంప్రకాశ్ యాదవ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా తన్నీరు శ్రీనివాస్, చంద్రశేఖర్

జీడిమెట్ల,నవంబర్28 ప్రభాతవార్త: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కు త్బుల్లాపూర్‌కు చెందిన తన్నీరు శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఆదివారం నగరంలోని ఆర్టీసి కళ్యాణమండపంలో జరిగిన టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభలో శ్రీనివాస్‌ను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. శ్రీనివాస్ గతంలో మేడ్చల్ మల్కాజిగిరి జిలా టిడబ్ల్యూజెఎఫ్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈ సందర్భంగా సోమవారం విలేకరులతో శ్రీనివాస్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షు డు మామిడి సోమయ్య,ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, ఐఎఫ్‌డబ్ల్యూజె జాతీయ కార్యదర్శి ఆనందం, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణచక్రవర్తి, కోశాధికారి అశోక్‌గుప్తా,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రవి,పటేల్ నరసింహా,మాలతి, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సురేష్, మహేశ్వర్‌రెడ్డి, రవిచారి,కావలిమోహన్, యాటరాజు,రోజారాణి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు అ శోక్,నాగరాజుగౌడ్, రామస్వామి,పాషా,దుర్గారావు, శివకుమార్‌గౌడ్,మంజుల, సౌభాగ్యవతి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

టీడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా చంద్రశేఖర్

సికింద్రాబాద్.. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కార్యదర్శిగా ఇ. చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. నగరంలో జరిగిన ఫెడరేషన్ ద్వితియ మహాసభల్లో ఇ. చంద్రశేఖర్‌ను కార్యాదర్శిగా నియమిం చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్‌ల సమస్యల పరిష్కారానికి నిర్మాణాత్మక కార్యాచరణతో ముందుకు సాగుతామని చంద్రశేఖర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు కార్పొరేట్ వైద్యాన్ని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలపై ఫెడరేషన్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వీఎన్ఆర్‌వీజేఐఈటీలో అంతర్జాతీయ సదస్సు

నిజాంపేట్, నవంబర్ 28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి వీఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సోమవారం జ్ఞాపకశక్తి పరిశోధనలు, కథనాలపై డిజిటల్ సాంకేతికతల ప్రభావంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి ఐఐటీ మద్రాస్ ఆంగ్ల సహయ ఆచార్యులు డా.అవిషేక్ పారుయి, విజ్ఞానజ్యోతి సంస్థల అధ్యక్షుడు డి.సురేష్‌బాబు, ప్రధానకార్యదర్శి జె.ఎస్.రావు, సీఈఓ డా.సత్యసాయి కుమార్, కళాశాల సంచాలకుడు డా.చెన్నకేశవరావు,డా.టి.జయశ్రీ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సుకు దేశవిదేశాల నుంచి సుమారు 120 పరిశోధనా పత్రాలు వచ్చాయని, వాటిలో 77 పరిశోధనా పత్రాలను ఎంపిక చేశామని సదస్సు చైర్‌పర్సన్,కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డా.సుధారాణి తెలిపారు. అనంతరం కళాశాల అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్‌బాబు మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి తన ఇంటికి వచ్చి కథలు చెప్పే దర్శకరచితలను చూసే వాడినని, మాధ్యమం ఏదైనా ప్రేక్షకులను కథాగమనంలో లీనం చేసే కథలే విజయం సాధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఉద్యమకారుడు జ్యోతిరావుపూలే

చిక్కడపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త: భారత తొలి సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు జ్యోతిరావుపూలే అని బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ్ కుమార్ అన్నారు. సంఘసంస్కర్త జ్యోతిరావుపూలే వర్ధంతి కార్యక్రమం సోమవారం గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్ బస్తీలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించే కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో గాంధీనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు రత్నాసాయి చంద్, బిజెపి ఓబీసీ మోర్చ ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ ఎం.ఉమేశ్, యాదగిరిగౌడ్, విఎస్టీ.రాజు, సత్తిరెడ్డి, శ్రీనివాస్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల కులస్థుల అభివృద్ధికి కృషి

తెలంగాణ ఎరుకల సంఘ్ జనరల్ సెక్రటరీ కూరాకుల కృష్ణ

మెహిదీపట్నం, నవంబర్ 28, ప్రభాతవార్త : ఎరుకల కులస్థుల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలంగాణ ఎరుకల సంఘ్ జనరల్ సెక్రటరీ కూరాకుల కృష్ణ తెలిపారు. సోమవారం తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘ్‌కు జరిగిన ఎన్నికల్లో కార్వాన్ నియోజకవర్గానికి చెందిన కూరాకుల కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికకావడంతో ఎరుకల సంఘం నాయకులు, ప్రతినిధులు, కులస్థులు కూరాకుల కృష్ణకు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కూరాకుల కృష్ణ మాట్లాడుతూ.. ఎరుకల కులస్థులు అన్ని రంగాలలో రాణించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో ఉంటున్న ఎరుకల కులస్థులకు ఎదురవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు సంఘం దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీకి వినతుల వెల్లువ

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజుకు సమస్యలు తెలుపుతున్న వివిధ కాలనీవాసులు

దుండిగల్, నవంబర్ 28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలవాసులు సోమవారం మేడ్చల్ జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును ఆయన కార్యాలయంలో కలిశారు. ఈసందర్భంగా తమతమ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినితి పత్రాలను అందజేశారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి ఆయా కాలనీల్లో నెలకొన్న సమస్యలను వీలైనంత త్వరితంగా పరిష్కరిస్తానన్నారు. అదే విధంగా పలువురు శుభకార్యాలయలకు హాజరుకావాలనీ కోరుతూ ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలేకు నివాళులు

పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కెపి వివేకానంద్

జీడిమెట్ల, నవంబర్ 28 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి తెలుగుతల్లి నర్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా సోమవారం పూలే విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే కెపి వివేకానంద్ నివాళులు అర్పించారు. ఈ సందరర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అణచివేతకు గురైన బడుగు,బలహీన వర్గాల ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపి వారి సాధికారతకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈకార్యక్రమంలో స్థానిక డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్,నాయకులు మన్నెరాజు, పుప్పాల భాస్కర్, వెంకటస్వామి,యూసుఫ్,ప్రభాకర్, రాజ్‌కుమార్, తారాసింగ్, దేవి, శ్యామలరాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

భారత రాజ్యాంగం సార్వ జనీన సిద్ధాంతం

డీన్ ఆచార్య గాలి వినోద్ కుమార్

చార్మినార్, నవంబరు 28 ప్రభాతవార్త : భారత రాజ్యాంగం సార్వ జనీన సిద్ధాంతమని,రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని పటిష్టంగా అమలు చేయవలసిన అవసరం ఉందని ఉస్మానియా విశ్వ విద్యాలయ న్యాయ కళాశాల డీన్ ఆచార్య గాలి వినోద్ కుమార్ అన్నారు.ప్రభుత్వ సిటీ కళాశాలలో సోమవారం భారత రాజ్యాంగం దినోత్సవం సందర్భంగా సామాజిక శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో జరిగిన భారత రాజ్యాంగం సదస్సులో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీన్ ఆచార్య గాలి వినోద్ కుమార్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణంలో బాబా సాహెబ్ డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ పాత్ర అత్యంత కీలకమైనదని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఐజాజ్ సుల్తా నా, డా.విప్లవ దత్ శుక్లా, డా.ఇ.యాదయ్య,డా.రత్న ప్రభాకర్, డా.భాస్కర్, డా.శంకర్ కుమార్, డా.పావనీ, డా.శ్రీనివాస్, డా.సారయ్య దొర,డా. క్రిష్ణవేణి, శాంతి, డా.సుదక్షణతో పాటు పలువురు పాల్గొన్నారు.

పూలే ఆశయాలకు కృషి చేయాలి

పూలే చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మహాలక్ష్మీరామన్‌గౌడ్

హైదరాబాద్, నవంబరు 28 ప్రభాతవార్త: మహాత్మా జ్యోతిరావుపూలే 132వ వర్ధంతి సోమవారం హిమాయత్ నగర్ డివిజన్ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మీరామన్‌గౌడ్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె పూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పూలే ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాడు పూలే, ఆయన భార్య ఎన్నో కష్టాలు పడుతూ బడుగు బలహీన వర్గాలకు విద్యను అందించడమే లక్ష్యంగా పనిచేశారని గుర్తు చేశారు. వారి సేవలను ఎన్నటికి మరిచిపోలేమని, పూలే గోప్ప సంఘ సంస్కర్త అని ఆమె కొనియాడారు. వారి మార్గదర్శకంలో నేటి ప్రజా ప్రతినిధులు కొనసాగాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్ గౌడ్, నర్సింగ్‌ముదిరాజ్, శ్రీధర్, రామస్వామి, మల్లేష్, జైస్వాల్, సుధాకర్, వేణుగోపాల్‌యాదవ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న ఎన్నికల కమిషన్

టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా

ధర్నాచౌక్, నవంబర్ 28, ప్రభాతవార్త: ఓటర్‌లిస్ట్ సవరణ, నమోదు కార్యక్రమంలో ఎన్నికల కమీషన్ అనుసరిస్తున్న తీరు ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఉందని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా విమర్శించారు. సోమవారం ఓటరు నమోదు సవరణ కార్యక్రమంలో భాగంగా జీహెచ్ఎంసీ కమీషనర్ లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష పార్టీల సమావేశం అనంతరం లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అఖిలపక్ష సమావేశంలో టీడీపీ పక్షాన నగర ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్దోజు రవీంద్రాచారి పాల్గొన్నారని తెలిపారు. కొత్త ఓటర్లను వేల సంఖ్యలో నమోదు చేస్తూ ఉంటే, ఏదో వంకతో తొలగిస్తున్న ఓటర్ల సంఖ్య మాత్రం లక్షల్లో ఉంటోందని ఆరోపించారు.

హృదయం నిండా కరుణ, ప్రేమను నింపుకున్న మహోన్నత వ్యక్తి తేజస్వీ

చిక్కడపల్లి, నవంబరు 28 ప్రభాతవార్త: సాంకేతికత పట్ల ఉత్సాహంగా, నిర్మాణాత్మకంగా ఉండడం, ఇతరుల పట్ల కరుణ, దయతో ఉండడం తేజస్వీకే చెల్లుతుందని ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, ఎపి ముఖ్యమంత్రి పూర్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. సోమవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళావేంకటదీక్షితులు కళావేదికలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి అధ్యక్షతన తేజస్వీ తల్లిదండ్రులు జి.వి.రావు,అన్నపూర్ణ ఆధ్వర్యంలో రచయిత డేవిడ్ రచించిన 'అనితర సాధ్యుడు....తేజస్వీ' జీవిత చరిత్ర పేరుతో రూపొందించిన గ్రంథాన్ని పరకాల ప్రభాకర్ ఆవిష్కరించి ప్రసంగించారు. వెలుగులోకి వచ్చే సూర్యుడు మరుగుపడిన విధంగా తేజస్వీ అకాల మరణం కుటుంబ సభ్యులకు మాత్రమే కాక సమాజానికే బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా పేదలకు చేయూత : ప్రభుత్వవిప్ గాంధీ

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 28, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిమంది సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా లబ్ధిపొందారని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నివసిస్తున్న పలువురు అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమ ంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన పదుకొండు లక్షల ఎనభై తొమ్మింది వేల ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయానికి సబంధించిన చెక్కులను సోమవారం ప్రభుత్వవిప్ అరికెపూడి గాందీ బాధిత కుటుంబాలకి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లక్షలాదిమంది పేద ప్రజలకు చేయూత లభించిందన్నారు. అదేవిధంగా ప్రజా క్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలరాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పునరుద్గాటించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నిరంతర సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్థోమతలేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు సాంబశివరావు, కాశినాథ్‌యాదవ్, చంద్రమోహన్ సాగర్, అబ్దుల్ రహమాన్, భూలక్ష్మీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గ శివాలయంలో ప్రత్యేక పూజలు

అన్నదానం చేస్తున్న అన్నారావు కులకర్ణి,విజయ్ కుమార్

చార్మినార్,నవంబరు 28 ప్రభాతవార్త : పాతబస్తీ కిషన్‌బాగ్‌లోని శ్రీ కాశీ బుగ్గ శివాలయంలో సోమవారం వందలాది మంది భక్తులు శ్రీ పరమ శివునికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.కాగా శివాలయంలో జరిగిన భజన కార్యక్రమంలో శ్రీ లక్ష్మణేశ్వర స్వామి దేవాలయం కమిటి చైర్మన్ అన్నా రావు కులకర్ణి,భజన బృందం ప్రతినిధులు బండారు రాంరెడ్డి,విజయ్ కుమార్,అరవింద్ కుమార్,శ్రీ కాంత్,వినోద్ కుమార్,ధనరాజ్‌లు పాల్గొన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

చార్మినార్, నవంబరు 28 ప్రభాతవార్త : పాతబస్తీలో యానభై ఐదు సంవత్సరాలు వయస్సుగల ఓ వృద్ధురాలు అదృశ్యమైన సంఘటన డబీర్‌పుర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. రాజనర్సింహానగర్ చెన్నాయి తోట ప్రాంతానికి చెందిన ఎన్.వెంకటమ్మ ఈ నెల 18వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం అన్ని చోట్ల గాలించిన ఫలితం లేకపోయింది. దీంతో వెంకటమ్మ కనిపించటం లేదంటూ కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబీర్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కోటీశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

చదువుకుంటేనే భవిష్యత్ అని తెలిపిన మహనీయుడు పూలే: విహెచ్



పూలే విగ్రహాన్ని నివాళ్లు అర్పిస్తున్న విహెచ్

హైదరాబాద్, నవంబర్ 28, ప్రభాతవార్త: చదువుకుంటేనే భవిష్యత్ అని తెలిపిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఈమేరకు సోమవారం అంబర్‌పేట్‌లోని అలీకేఫ్ చౌరస్తాలో పూలే 132వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం విహెచ్ మాట్లాడుతూ పూలే చదువుకు ఒక్క పురుషులకే కాదు .మహిళలకు కూడా చదువు అవసరమని తన భార్య సావిత్రీబాయ్‌పూలేతో మహిళలకు కూడా విద్య నేర్పించని మహనీయుడు అన్నారు. ఆయన్ను ఆదర్శంగా తీసుకన్న అంబేద్కర్ ఉన్నత విద్యను అభ్యసించి మన రాజ్యాంగాన్ని రచించాడన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన వ్యక్తిపూలే కాబట్టి అలాంటి 100%మహానీయులను స్మరించుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఈసం దర్భంగా విద్యార్థుల కు పుస్త కాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆర్.లక్ష్మణ్ యాదవ్, లక్పతి యాదగిరి గౌడ్, పి. నారాయ ణస్వామి, శంభుల శ్రీకాంత్ గౌడ్, పి.రామ్మోహన్, షేక్‌జమీర్, జాంగీర్, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

IN THE HIGH COURT OF THE HON'BLE VI AMM COURT CUM P.J.C.J. M.M. DISTRICT AT HASTHINAPURAM O.S.No. 814 of 2018

Between:-
M/s Canara Bank, Uppal Branch ...Plaintiff
And
Sri. Jalgam Srinivas Goud and others ...Defendants

To,
1) Sri. Jalgam Srinivas Goud S/o Sri. J. Venkatappaiah, R/o H.No. 20-10/5/1, Parvathapur, Near Peerzadiguda, Medipally Mandal, Medchal Malkajgiri District.
2) Sri. Gurram Vijay Kumar, S/o Sri. G. Satyanarayana, Aged about: 28 years, Occ: Employee, R/o H.No.20-10/5/1, Parvathapur, Near Peerzadiguda, Ghatkesar Mandal, Medchal Malkajgiri District.

Please take notice, that the Plaintiff herein filed the above said suit for recovery of outstanding loan amount, the said suit is posted to 27.12.2022, for your appearance any person who has/have got objection for the claim of the plaintiffs has/have to appear in the said Court by 10.30 A.M. either in person or through the Counsel, failing which the matter will be decided in your absence.

By the Order of the Hon'ble VI AMM Court Cum P.J.C.J. M.M. DISTRICT
B. VISHAL KUMAR SINGH, AP2244/2022
11-9-244, S.B.I. Colony, Kothapet, Hyderabad-35,
Counsel for the Plaintiff

PUBLIC NOTICE

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Attapur Branch Hyderabad, is dealing with financing business in the course of business **SRI SIRUGUMALLA CHAKRAPANI S/O LATE S.RANGA SWAMY** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **SCHEDULE OF THE PROPERTIES:** Schedule of Joint Property (to be partitioned). All that theproperty bearing H.No.9-7-184 (PTIN No.1030900651) (Old H.No.6-59/1) on Plot No.26 admeasuring 250 Square Yards (or) 209 Square Meters with Ground Floor 2196 Square Feet (R.C.C.), First Floor 2196 Square Feet (R.C.C.) & Second Floor (Terrace) 382 Square Feet (A.C.C.) in Survey Nos.28 and 29, situated at Ward No.9, Block No.7 of Maruthi Nagar, Sultanvalva Village, Saroornagar Mandal, Ranga Reddy District Schedule 'C' Property (Sirugumalla Chakrapani S/o Late S.Ranga Swamy) Item No.1.

All that the Part and parcel of the Unit No.G2 on Ground Floor with a Super Built up area of 732 Square Feet including common areas such as staircase balconies, verandah and utility area & etc., all together with undivided share of land admeasuring 27-77 Square Yards (Out of total 250 Square Yards) in the property bearing H.No.9-7-184 (PTIN No.10309 00651) Old H.No.6-59/1) on Plot No.26 in Survey Nos.28 and 29, situated at Ward No.9, Block No.7 of Maruthi Nagar, Sultanavalva Village, Saroornagar Mandal, Ranga Reddy District and bounded by: North:- Unit No.G3, Unit No.G1, Common area & Staircase. South:- Common Area, Verandah & Plot No.31. East:- Varandah. West:- Plot No.27. Item No.2. All that the Part and parcel of the Unit No.F2 on First Floor with a Super Built up area of 732 Square Feet including common areas such as staircase balconies, verandah and utility area & etc., all together with undivided share

మునగనూరులో నక్క అక్రమాలు - కబ్జాదారుల వీరంగం

భౌతిక దాడులకు పాల్పడిన వైనం - పెట్రోలు, రాళ్లు, కర్రలతో జర్నలిస్టులపై దాడి

జర్నలిస్టుల కాలనీ ఆక్రమించడానికి మాజీ సర్పంచ్ భర్త నక్క శ్రీనివాస్‌గౌడ్ నాయకత్వం

న్యాయం చేయాలని జర్నలిస్టుల ఫిర్యాదు - విచారణ ప్రారంభించిన రెవెన్యూ అధికారులు

పనులను అడ్డుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్ ఆయన అనుచరులు

ఎల్.బి.నగర్, నవంబర్ 28 ప్రభాతవార్త: జర్నలిస్టులకు కేటాయించిన స్థలాన్ని ఆక్రమించడానికి గ్రామ మాజీసర్పంచ్ భర్త తన అనుచరులతో దాడికి పాల్పడ్డాడు. ఈ సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మునగనూరు గ్రామంలో చోటుచేసుకుంది. అబ్దుల్లాపూర్‌మెట్ మండల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 38లో మునగనూరు గ్రామంలో జర్నలిస్టు కాలనీలో అభివృద్ధి పనుల్లో భాగంగా విద్యుత్ స్తంభాలను నిర్మిస్తుండగా మునగనూరు గ్రామ మాజీ సర్పంచ్ భర్త నక్క శ్రీనివాస్‌గౌడ్ ఆస్థలం వద్దకు వచ్చి స్థలాన్ని కబ్జా చేసేందుకు ప్రయత్నించాడు. కబ్జాలో భాగంగా తన అనుచరులను వెంటవేసుకొచ్చి పెట్రోలు, రాళ్లు, కర్రలతో తన అనుచరులతో కలిసి జర్నలిస్టులపై దాడికి దిగారు. తన అనుచరులతో జర్నలిస్టుకాలనీలో నానా బీభత్సం సృష్టించాడు. దీంతో గ్రామంలో ప్రజలు, జర్నలిస్టులు భయభ్రాంతులకు గురయ్యారు. దాడిలో పలువురుజర్నలిస్టులకు గాయాలయ్యాయి. ప్రభుత్వ స్థలంలోకి చొరబడడంతోపాటు జర్నలిస్టులపై బహిరంగంగా భౌతిక దాడులకు శ్రీనివాస్‌గౌడ్ దిగడంపట్ల కాలనీ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు కేటాయించిన ప్రభుత్వ స్థలంలోకి సంబంధం లేకపోయినప్పటికీ శ్రీనివాస్‌గౌడ్ స్థలాన్ని కబ్జా చేసేందుకు తమపై దాడులకు దిగాడని జర్నలిస్టులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన భార్య సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామ పరిధిలోని అనేక ప్రభుత్వ స్థలాలను శ్రీనివాస్‌గౌడ్ కబ్జా చేశాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. తన భార్య సర్పంచ్ పదవి ముగిసినప్పటికీ ఇంటి అనుమతులకు సంబంధించి నేటికీ పాత తేదీలలో అనుమతుల కోసం తన భార్యతో సంతకాలు చేయిస్తున్నాడనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇంటి నిర్మాణ అనుమతులకు సంబంధించి పాత తేదీలతో ఇంటి నిర్మాణానికి అనుమతిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ లక్షలాది రూపాయలు జేబులు నింపుకున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మునగనూరు గ్రామంలో బినామీ పేర్లు పెట్టి శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వస్థలాన్ని కాజేశాడనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీనివాస్‌గౌడ్ ఇంటి ముందు ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ఆ స్థలంలో కళ్ళు కాంపౌండ్ ఏర్పాటు చేశారు. శ్రీనివాస్‌గౌడ్ అన్నదమ్ములు నిర్మించిన గృహాలు కూడా ప్రభుత్వ స్థలంలో ఉన్నవే. ప్రభుత్వ స్థలంలో నాలుగు అంతస్తుల భవన నిర్మాణంతోపాటు, ప్రధానరోడ్డులో వ్యాపార సముదాయాలు కూడా నిర్మించి పెద్ద ఎత్తున కిరాయిలు కూడా దండుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. శ్రీనివాస్‌గౌడ్ ఆగడాలపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించి కబ్జా చేసిన ప్రభుత్వ స్థలాలను స్వాధీనం చేసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. తన భార్య సర్పంచ్ పదవిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ స్థలానికి సంబంధించి తప్పుడు పత్రాలు సృష్టించి కోట్లాది రూపాయలు సంపాదించి అనేకమంది అమాయకులను మోసం చేశాడని ఆరోపణలు కూడా ఉన్నాయి. మునగనూరు గ్రామంలో కబ్జాలు చేస్తూ, బెదిరింపులకు పాల్పడుతూ తన భార్య సర్పంచ్ పదవి పూర్తయినప్పటికీ నేటికీ తన నైజాన్ని ప్రదర్శిస్తూ చివరకు జర్నలిస్టుల స్థలాన్ని కూడా కాజేసేందుకు భౌతికదాడులకు పాల్పడ్డ శ్రీనివాస్‌గౌడ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులు ఇతర అధికారులకు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి ప్రభుత్వ స్థలాలకు సంబంధించి జరిగిన కబ్జాలపై విచారణ చేపడుతున్నారు. రెవెన్యూ అధికారుల విచారణలో నక్క శ్రీనివాస్‌గౌడ్ అక్రమాలు త్వరలో బట్టబయలు అయ్యే అవకాశం ఉంది.

సీఎం సహాయనిధి పేదలకు వరం : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

తుర్కయంజాల్, నవంబర్ 28 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ కోహెడకి చెందిన కె.శ్రీశైలం అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం నాయకుల సహకారంతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని సంప్రదించగా, ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల ఎల్‌ఓసిని మంజూరు చేయించి సోమవారం స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి తన క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సిద్దాల జ్యోతి జంగయ్య, రైతుబంధు కోఆర్డినేటర్ కందాల బలదేవరెడ్డి, బుడ్డా విజయబాబు, పల్లపు ఆంజనేయులు, గంగని శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి పూలే : ఎమ్మెల్సీ

నివాళులర్పిస్తున్న దయానంద్‌గుప్తా, ఆకుల అరవింద్

ఎల్.బి.నగర్, నవంబర్ 28 ప్రభాతవార్త : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి నిత్యస్ఫూర్తి ప్రదాత మహాత్మాజ్యోతిరావు పూలే అని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర బిసి నాయకుడు ఆకుల అరవింద్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం సరూర్‌నగర్‌లో ఎర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దయానంద్‌గుప్తా పూలే విగ్రహానికి హాజరై పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే దేశానికి గొప్ప సంఘ సంస్కర్త అని, అనేక మంది బడుగులకు విద్యాబోధన చేసి ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ మాజి చైర్మెన్ సర్దార్ పుట్టం పురుషోత్తంరావు, బాలకిషన్,బొయిని మహేందర్‌యాదవ్, శ్రీదర్‌గౌడ్, అనంద్ గౌడ్, రాజేష్‌గౌడ్, యాండ్ర కల్పాన, రాజు, మొగ్గిళ్ల మల్లేష్, లొడి నర్సింహగౌడ్, నాగమణి, సునిత పాల్గొన్నారు.

అమరుల ఆశయాలు అమలు జరిపే వారి సేవలు భేష్ : మంత్రి

విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంచుతున్న మంత్రి, ఎమ్మెల్యే

కుషాయిగూడ నవంబర్ 28 ప్రభాతవార్త : మహాత్మ జ్యోతిరావు పూలే 132వ వర్ధంతిని పురస్కరించుకొని సైనిక్‌పురి చౌరస్తాలోని పూలే కాంస్య విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డితో పాటు ఎమ్మెల్యే భేటీ సుభాష్‌రెడ్డి, నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా పూలే ఆశించిన అసమానతలను తొలగించడానికి ఆర్థిక సమతుల్యతను పాటించాలని విజయ్‌గౌడ్ లాంటి దాతలు చేస్తున్న కృషిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నీరుకొండ సతీష్‌బాబు, మామిడి పాపిరెడ్డి, మాడిశెట్టి సుదర్శన్, కొత్త రామారావు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ కుమ్మరిబస్తీలో కార్పొరేటర్ రజితరెడ్డి పర్యటన

ఉప్పల్ కుమ్మరిబస్తీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ ఎం.రజిత పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లోని కుమ్మరిబస్తీలో కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి సోమవారం అధికారులతో కలిసి పర్యటించారు. కుమ్మరి బస్తీలో సిసిరోడ్డు, డ్రైనేజీ ఏర్పాటుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కుమ్మరిబస్తీలో పలు బస్తీలో డ్రైనేజీ సమస్య ఉందని, రోడ్లు, విద్యుత్ ఓల్టేజీ తదితర సమస్యలు ఉన్నాయని, వీటిని తక్షణమే పరిష్కరించాలని సూచించారు. కాలనీలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామన్నారు. ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు గుమిడెల్లి కృష్ణ, యాదయ్య, పొట్లూరి శ్రీనివాస్, అశోక్, నవీన్, గుమిడెల్లి మహేష్, ఉదయ్, సల్ల ప్రభాకర్ రెడ్డి, పి.లక్ష్మణ్, రాఘవేందర్, సుమన్‌రెడ్డి, హనుమంతు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లెలగూడ శ్రీవారి ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

కార్పొరేటర్, అధికారుల సమక్షంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

సరూర్‌నగర్, నవంబర్ 28 ప్రభాతవార్త: బాలాపూర్ మండలం మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని జిల్లెలగూడలో అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని సోమవారం లెకి ంచారు. ఆలయ ఆవరణలో స్థానిక 41వ డివిజన్ కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డి, ఆలయ ఇంఛార్జి ఇఒ మురళీకృష్ణ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డిల సమక్షంలో గత అక్టోబర్ 2వ తేదీ నుండి నవంబర్ 28వ తేదీ వరకు వచ్చిన హుండీ ఆదాయాన్ని లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ మాజీ ధర్మకర్త జ్ఞానేశ్వర్‌చారి, సిబ్బంది అశోక్, పూజారి రాఘవాచారి, పలువురు శ్రీవారి సేవకులు హుండీ లెక్కింపు చేశారు. అయితే హుండీ ఆదాయం రూ. 1,04,698 వచ్చింది. ఈ మొత్తాన్ని ఆలయం పేరిట ఉన్న బ్యాంకు అకౌంట్‌కు జమ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

బండి సంజయ్ యాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ తెలంగాణ సర్కార్‌కు చెంపపెట్టులాంటిది: శంకర్‌రెడ్డి

సరూర్‌నగర్, నవంబర్ 28 ప్రభాతవార్త: రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ తలపెట్టిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్రకు హైకోర్టు అనుమతి ఇవ్వడం తెలంగాణ సర్కార్‌కు చెంపపెట్టులాగా అయ్యిందని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కొలన్ శంకర్‌రెడ్డి అన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ ఆయన బండి సంజయ్‌ను కలిశారు. ఈ సందర్భంగా శంకర్‌రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల నెపంతో రాష్ట్ర ప్రభుత్వం బండి సంజయ్ నిర్మల్ జిల్లాలోని భైంసా నుండి తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర, బహిరంగ సభకు ఇచ్చిన అనుమతిని రద్దుచేయడం శోచనీయమన్నారు. అయితే బండి సంజయ్ హైకోర్టును ఆశ్రయించడంతో విచారణ జరిపిన కోర్టు షరతులతో కూడిన అనుమతిని ఇవ్వడం హర్షణీయమని అన్నారు. ఈ అనుమతి రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టులాగా అయ్యిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టి ంచినా ఐదవ విడత ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం అవుతుందని ఆయన అన్నారు.

వృద్ధులకు అండగా ఆసరా ఫించన్లు : ఎమ్మెల్యే బలాల

వృద్ధులకు ఫించన్ కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట, నవంబర్ 28 ప్రభాతవార్త : ఆసరా ఫించన్లు వృద్ధులకు అండగా నిలుస్తాయని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. చార్మినార్ మండల పరిధిలోని ఫరత్‌నగర్, ఉస్మాన్‌పురా, కట్టెలగూడ, హరిలాల్‌బాగ్, చంచల్‌గూడ, కాలదేరా కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 250మంది లబ్దిదారులకు అజంపుర చాందిని ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బలాల ఆసరా ఫించన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం నాయకుడు అబ్రార్, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కామాక్షిపురం కాలనీ సంఘం నూతన కమిటి ఎన్నిక



రామంతాపూర్ కామాక్షిపురం కాలనీ సంఘం కమిటి నేతలను సత్కరిస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

రామంతాపూర్, అక్టోబరు 28 ప్రభాతవార్త : రామంతాపూర్ కామాక్షిపురం కాలనీ సంఘం కొత్త కమిటిని ఎన్నుకున్నారు. ఈ మేరకు కాలనీ సంఘం కమిటి అధ్యక్షునిగా కె.దుర్గేష్, ప్రధాన కార్యదర్శిగా యు.నారాయణదాసు, కోశాధికారిగా జి.శ్రీనివాస్‌లు ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కాలనీ సంఘం నేతలను స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావ్ ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కాలనీ సంఘం సమస్యల పరిష్కారానికి కమిటి నేతలు కృషి చేయాలని సూచించారు. కాలనీలో ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటామన్నారు. కమిటి పూర్తిస్థాయి కమిటిని త్వరలోనే ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంఘం నేతలు పాల్గొన్నారు.

మీర్‌పేట్ శివాజీనగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

మంత్రిని కలిసిన శివాజీనగర్ కాలనీ నూతన కార్యవర్గం

సరూర్‌నగర్, నవంబర్ 28 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని శివాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైంది. కాలనీలో జరిగిన సర్వసభ్య సమావేశంలో అధ్యక్షునిగా అంగర నాగరాజారావు, ఉపాధ్యక్షులుగా ఎం.జనార్ధన్‌రెడ్డి, జె.శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా ఎన్.శ్రీనివాస్‌గౌడ్, కోశాధికారిగా చంద్రశేఖర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా పి.శ్రీనివాసరావు, భగవాన్‌దాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఎ.శ్రీనివాస్‌గౌడ్, జి.రాజేంద్రప్రసాద్, యు.నర్సింహారావు, న్యాయ సలహాదారులుగా నర్సింగ్‌రావు, కార్యవర్గ సభ్యులుగా వి.సత్యనారాయణరెడ్డి, సచ్చితానంద, మహేష్, సుధాకర్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నిక నేపథ్యంలో నూతన కార్యవర్గం వారు స్థానిక కార్పొరేటర్ ధరంకార్ జ్యోతి కిశోర్ ఆధ్వర్యంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి గౌరవపూర్వకంగా కలిసారు.

సఫిల్‌గూడనుండి ఏఓసి రహదారికి మరమ్మతులు చేయాలని వినతి

నేరెడ్‌మెట్, నవంబర్ 28 ప్రభాతవార్త: సఫిల్‌గూడ నుడి ఏఓసి వైపుకు వెళ్ళే ప్రధాన రహదారి పూర్తిగా పాడవ్వడంతో ప్రయాణీకులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రహదారికి మరమ్మతులు చేయాలని కోరుతూ కార్పొరేటర్ శ్రావణ్, బీజెపి నాయకులు శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మెంబర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిరోజు ఈ రహదారి మీదుగా కొన్ని లక్షలాది వాహనాలు ప్రయాణీస్తుంటాయి. రోడ్డు పాడవ్వడం కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అంతేకాకుండా మహీంద్రహిల్స్ మీదుగా ప్రత్యామ్నాయ రోడ్డును వేయడంకోసం పోరాటం చేయాలని కోరారు.

సాయి గార్డెన్స్ కాలనీ అధ్యక్షుడిగా డాక్టర్ గన్న

నూతనంగా ఏర్పడిన సాయి గార్డెన్స్ కాలనీ కమిటీ

వనస్థలిపురం, నవంబర్ 28 ప్రభాతవార్త : బిఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని సాయిగార్డెన్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికైంది. అధ్యక్షుడిగా డాక్టర్ గన్న, ఉపాధ్యక్షురాలిగా అరుణ, ప్రధాన కార్యదర్శిగా పి.హనుమంతరావు, కోశాధికారిగా రవిబాబు, జాయింట్ సెక్రటరీలుగా శ్రీధర్, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. కాగా అధ్యక్షుడిగా గన్న రెండవసారి ఎన్నికయ్యారు. కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన ఎన్నికలలో గన్న తమసమీప ప్రత్యర్థి భ్రమరాంబపై 40ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన కమిటీ మాట్లాడుతూ కాలనీలో సమస్యలను ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా తన విజయానికి సహకరించిన కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు.

టిఆర్ఎస్‌కు డేరంగుల రాజీనామా

విలేకరుల సమావేశంలో సభ్యత్వ రసీదు చించివేస్తున్న కృష్ణ

వనస్థలిపురం, నవంబర్ 28 ప్రభాతవార్త : ఎల్‌బినగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్‌కు చెందిన సీనియర్ టిఆర్ఎస్ నాయకుడు, ఎమ్మెల్యే ముఖ్య అనుచరుడు డేరంగుల కృష్ణ టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసారు. హస్తినాపురం జడ్పీ రోడ్డులోని తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో బిసిలకు ఆత్మగౌరవం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఇటీవల ఎల్‌బినగర్ టిఆర్ఎస్ ఇంఛార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్‌తో కలిసి పార్టీ కార్య క్రమంలో ఫోటోలు దిగడం జరిగిందని ఆ విషయం మనసు లో పెట్టుకుని తనపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడు తున్నాడని ఆరోపించారు. గత 14 ఏళ్లక్రితం నిర్మించుకున్న తన ఇంటిని అధికారులచే కూల్చి వేయించాడని ఆరోపించా రు. ఎమ్మెల్యే తోపాటే తాను టిఆర్ఎస్‌లో చేరి అన్ని కార్య క్రమాల్లో పాల్గొని ఆయన వెంటే ఉన్నప్పటికీ తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం ఎంతవరకు సమంజసమన్నా రు. బౌతిక దాడులు చేయవచ్చుకాని ఆత్మగౌరవాన్ని దెబ్బతీయకూడదన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ రసీదును చించివేసారు.

ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలు : ఎమ్మెల్యే ఖాద్రి

గార్వీ షరీఫ్ ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే ఖాద్రి

మలక్‌పేట,నవంబర్ 28 ప్రభాతవార్త : ఉత్సవాలు సాంప్రదాయాలకు ప్రతిరూపాలుగా నిలుస్తాయని ఎమ్మెల్యే పాషాఖాద్రి పేర్కొన్నారు. నూర్‌ఖాన్‌బజార్‌లో ఎంఐఎం నాయకులు అసిం, సమద్, అదిల్, అహ్మద్, అజిస్, అల్తాఫ్, ఇమ్రాన్, రషీద్, రెహాన్, మునావర్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్యార్వీ షరీఫ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే పాషాఖాద్రి,ఆధ్యాత్మిక గురువు ఫారుఖ్‌పాష, డబీర్‌పుర కార్పొరేటర్ అలందర్ వాలజాయిలు ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. ఆధ్యాత్మిక భావనలతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు.

ప్రకృతి వనం పార్కు ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న హరిత తదితరులు

తుర్కయంజాల్, నవంబర్ 28 ప్రభాతవార్త : తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు బాలాజీ నగర్ కాలనీలో 15లక్షల రూపాయలతో పట్టణ ప్రకృతి వనం పార్కు ప్రహరీ గోడ నిర్మాణ పనులకు వైస్ చైర్పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, యాదిరెడ్డి, వెంకన్న, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఉప్పల అండ

పుస్తెమట్టెలు అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

ఎల్.బి.నగర్, నవంబర్ 28 ప్రభాతవార్త : నిరుపేద కుటుంబానికి చెందిన వధువు కుటుంబానికి ఉప్పల పౌండేషన్ అండగా నిలిచింది. వధువు వివాహానికి పుస్తెమట్టెలు, దుస్తులను సోమవారం రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అందజేశారు. గడ్డిఅన్నారం డివిజన్ కోదండరాంనగర్‌లో నివాసముంటున్న పెరుమాళ్ళ వెంకటేశ్వరరావు, సూర్యకుమారి కూతురు పూజిత వివాహానికి నాగోల్‌లోని తన కార్యాలయంలో పుస్తెమట్టెలు, చీర, గాజులు,దుస్తులను అందజేశారు. నిరుపేద కుటుంబాలకు తాము అండగా నిలుస్తామని ఈ సందర్భంగా ఉప్పల తెలిపారు.

రాంకీ సంస్థ ఆధ్వర్యంలో మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమం

మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, నవంబర్ 28 ప్రభాతవార్త : బియన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలో రాంకీ సంస్థ వారు నిర్వహించిన మాస్ క్లీనింగ్ డ్రైవ్ కార్యక్రమంలో బియన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంకీ ఎల్బీనగర్ ఇంచార్జ్ సుధాకర్, కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, ఏ కిషన్ రావు, ఏ శ్రీనివాసరావు, డాక్టర్ రాజగోపాల్, మాల్యాద్రి, జి ఆదినారాయణ, నామ కోటేష్, రామ్మోహన్ చౌదరి, సురేష్ గౌడ్, కృష్ణయ్య, పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు మెట్టూపల్లి సంతోష్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డివిజన్లలో అభివృద్ధి, సమస్యలను పరిశీలించిన మేయర్ పారిజాత

సమస్యలు తెలుసుకుంటున్న బడంగ్‌పేట్ మేయర్ పారిజాత

సరూర్‌నగర్, నవంబర్ 28 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని 19వ డివిజన్ లోకాయుక్త కాలనీలో నిర్మిస్తున్న యుజిడిని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. డిఇఇ జ్యోతి, వర్క్ ఇన్స్‌పెక్టర్ శేషిరెడ్డి తదితరుల తోకలిసి ఆమె డివిజన్‌లో నిర్మాణంలో ఉన్న భూగర్భ డ్రైనేజీ పనులను పర్యవేక్షించారు. అనంతరం మేయర్ సాయినగర్ ఫేజ్-2 కాలనీలో రోడ్డు సమస్యను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా రోడ్ల మరమ్మతులు చేయించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ఉప్పల్‌లో పంగ స్వరూప్‌రెడ్డి స్వాగత ద్వారం ఏర్పాటు

ఉప్పల్‌లో పంగ స్వరూప్‌నగర్‌లో స్వాగత ద్వారం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేతి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, అక్టోబరు 28 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్‌లోని స్వరూప్‌రెడ్డికాలనీలో స్వర్గీయ పంగ స్వరూప్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా కాలనీ స్వాగతద్వారం నిర్మించారు. ఈ స్వాగత ద్వారాన్ని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కాంగ్రెస్ నేత ఎం.పరమేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వర్గీయ పంగ స్వరూప్‌రెడ్డి చేసిన సేవలు అభినందనీయమన్నారు. స్వరూప్‌రెడ్డి పేరుతో కాలనీ స్వాగత ద్వారం నిర్మించడం అభినందనీయమన్నారు. కాలన